అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, జూలై 22: కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ మండల కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డీటీ లిఖితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సోమవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్థలపరిశీలన చేశారు. తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు. వీరన్నపల్లికి చెందిన నరేందర్‌కు సీఎం సహాయనిధినుంచి రూ.39వేలు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మిడ్జిల్, జూలై 22: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గౌస్, నరసింహా, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బుక్‌కీపర్ల నిరసన

క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న బుక్‌కీపర్లు

జడ్చర్ల, జూలై 22: తమ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం ఐకేపీ వీవోఏలు (మహిళా సంఘాల బుక్‌కీపర్లు) ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా సెర్ప్ సంస్థలో పనిచేస్తున్నారని, వారికి నేటికీ కనీస వేతనం నిర్ణయించలేదన్నారు. గ్రేడింగ్ పద్ధతిలో ఉన్నటువంటి 58జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పీఏకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు వసియాబేగం, మంజుల, రమాదేవి, కవిత, సుశీల, భాగ్యమ్మ, లీలావతి, రమేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకటయ్య ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవాబ్‌పేట, జూలై22: అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంతఈవో రాజునాయక్ పేర్కొన్నారు. మండలంలోని రుద్రారం ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శాంత, సంధ్యారాణి, డేజీ రాణిని సోమవారం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎంఈవో రాజునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు లలితమ్మ,లక్ష్మీ, యాదయ్యగౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కృష్ణగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, నర్సిములు, హెచ్ఎం గోవర్ధన్, సీఆర్పీ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,జూలై 22 : మండలంలోని అన్నాసాగర్ ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులతో ఓ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఆలబాలవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, సత్తూర్ నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Christianpally Village కి చెందిన Sameena Begum W/o Zameerullah Khan, age 46 years, Occ: Business, R/o H.No.10-44, Marlu, Christianpally Vil., Mahabubnagar mandal & Dist. **Applicant / Borrower,** Zameerullah Khan S/o Jafar Khan, age 56 years, Occ: Business, R/o H.No. 10-44, Marlu, Christianpally Vil, Mahabubnagar mandal & Dist.., **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house bearing No.14-10-44/a/1, constructed in residential plot No.36, out of Sy.No.105/RU, admeasuring 200 Sq.Yrds., RCC roof plinth area Ground Floor 1151 SFt., First Floor 1151 SFT., situated at Christianpally Village H/o Mahabubnagar, Mahabubnagar mandal & Dist., which comes under the municipality of Mahabubnagar is bounded as under Which is bounded as under : **East:** others house, **West:** 30 Ft wide road, **North:** H.No.14-10-44 built on Plot No.35, **South:** H.No.14-10-45 built on Plot No.37

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

పాఠశాల బస్సుకు తప్పిన ప్రమాదం

నవాబ్‌పేట, జూలై22: మండలంలోని తిమ్మయ్యపల్లి గ్రామ శివారులో సోమవారం చాణక్య పాఠశాల బస్సుకు పెనుప్రమాదం తప్పింది. నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన చాణక్య పాఠశాల బస్సు సోమవారం ఉదయం తిమ్మయ్యపల్లి గ్రామానికి వెళ్లి విద్యార్థులను తీసుకొస్తుండగా.. బురదమయంగా ఉన్న రోడ్డుపై నుంచి కిందికి జారిపోయింది. ఆ పక్కనే చెట్టు ఉండటంతో చెట్టుకు తగిలి బస్సు నిలిచిపోయింది. వెంటనే డ్రైవర్ స్పందించి విద్యార్థులందరినీ బస్సులో నుంచి కిందికి దింపారు. దీంతో పెద్ద ప్రమాదం నుంచి విద్యార్థులు బయటపడ్డారని తిమ్మయ్యపల్లి గ్రామస్తులు తెలిపారు. గోతిలోకి దూసుకుపోయిన బస్సును గ్రామస్తులు ఇతర వాహనాల సాయంతో బయటకు తీశారు. రోడ్డు అధ్వానంగా ఉండటం వల్లే ఇలా జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి బురదరోడ్డును బీటీగా మార్చాలని కోరారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.168 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
G. Renuka and others ... Opponents
To
NOTICE
1. G. Renuka W/o G. Govardhan Reddy, Aged: 63 years, Occ: Business, R/o. No. 7-43/3, Srinivasa colony, Mahabubnagar town and Dist.
2. G. Govardhan Reddy S/o G. Venkat Reddy, Aged: 62 years, Occ: Head Master, EMP ID 1433050, O/o Mandal Parishat Primary School, Kulakcherla village and mandal, Vikarabad dist, R/o. H. No. 7-43/3, Srinivasa colony, Mahabubnagar town and dist.
3. M. Sridhar Reddy S/o. M. Ananth Reddy, Aged: 49 years, Occ: Secondary Grade Teacher, EMP ID No.1463367, O/o Primary School, Gandeed village and mandal, Mahabubnagar dist. R/o. H. No. 1-43, Reddypally village, Gandeed mandal, Mahabubnagar dist
4. V. Mahender S/o V. Asi Reddy, Aged: 50 years, Occ: Telugu Pandit Grade II, EMP ID No. 1433051, O/o ZPHS Bandangpet village, Balapur mandal, Ranga Reddy dist. R/o. 2-35/1, Venkatreddypally village, Gandeed mandal, Mahabubnagar dist
5. R. Samarasimha Reddy S/o R. Chandrashekhar Reddy, Aged: 36 years, Occ: Secondary Grade Teacher, EMP ID No. 1469858, O/o Primary School, Nawabpet village and mandal, Mahabubnagar dist. R/o H.No. 7-12, Satyahalli, Kothakota mandal, Wanaparthy dist. ...Opponents
SUB:- Claim for Recovery of Rs: 2,43,807 (Rupees two lakhs forty three thousand eight hundred and seven only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

కార్లకు బ్లాక్‌ఫిల్మ్ చట్టరీత్యా నేరం

మహబూబ్‌నగర్,జూలై 22: కారు అద్దాలకు (నలుపు రంగు) బ్లాక్‌ఫిల్మ్ పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని ఎస్సీ డి.జానకి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పలుకార్లకు బ్లాక్‌ఫిల్మ్‌ను ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొలగించారు. బ్లాక్‌ఫిల్మ్ ఉంటే తొలగించాలని సీఐ సూచించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Polamola Anjappa S/o P.Hanmanthu, age 32 years, Occ: Busines, R/o H.No.3-8-54, Baharpet, Narayanpet Dist., **Applicant/ Borrower ,** Polamola Manemma W/o P. Hanmanthu, age 57 years, Occ: Business, R/o H.No.3-8-54, Baharpet, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential Plot bearing No. 40, constructed in residential plots admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No. 481/^A/^A situated at Pallabuzuru village, Narayanpet Dist., which is bounded as under: **East:** 15" Wide Road, **West:** Others Land, **North:** Plot No.39, **South:** Plot No.41.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- **మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి**

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 22: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించారు. వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

జిల్లాలో ప్రతిరోజూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేదిర బోయి ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎస్పీ జానకితో కలిసి అధికారులతో

సమావేశమయ్యారు. గ్రామాల్లో వర్షాలకు తీసుకోవాల్సిన చర్యలు, పీహెచ్‌సీల పరిధిలో జ్వరాలు, ముందుజాగ్రత్తలు, వైద్య సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పలు సూచనలు చేశారు. ప్రతి రోజు జ్వరాలకు సంబంధించి పాజిటివ్ కేసులను గుర్తించాలని, వైద్యం అందించాలని చెప్పారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జ్వరం వచ్చిన వారి ఇంటి చుట్టుపక్కల 50నుంచి వంద ఇండ్ల వరకు దోమల నివారణకు ఇండోర్ పైనేథ్రం స్ప్రే, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లోనూ డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పనులు చేయించాలని చెప్పారు. అలాగే తాగునీటి పైపులైన్‌లకు ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ పాత, శిథిలావస్థ భవనాల్లో నివాసం ఉంటున్న వారిని వెంటనే ఆ ఇండ్ల నుంచి మరో ప్రదేశాలకు తరలించాలని చెప్పారు. ప్రమాదకరమైన ప్రదేశాలు, రోడ్లు, బ్రిడ్జీల వద్ద రోడ్డు రవాణా, భవనాల శాఖ, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఎంహెచ్‌వో కృష్ణ, కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి భాస్కర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్జీలపై దృష్టి సారించాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, జూలై 22: ప్రజా సమస్యలపై అందిన ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయన్నారు.

కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నేడు సంస్మరణ సభ

ఊట్కూర్, జూలై22: పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, నిడుగుర్తి యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి సంస్మరణ సభను జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్‌లో మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. సభకు జిల్లాలోని అన్ని మండలాల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, ఆత్మీయులు తరలిరావాలని కోరారు.

ఉదండాపూర్‌లో కూలిన మిడ్డె

కూలిన ఇంటి మిడ్డె

జడ్చర్ల, జూలై 22: జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్‌లో జూంటి పట్టి వెంకట్‌రెడ్డి మిడ్డె సోమవారం కూలింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసిన ఇంటి మిడ్డె పైకప్పు సోమవారం కూలింది. ఆ సమయంలో ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ గ్రామానికి వెళ్లి ఇంటిని పరిశీలించారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో నోటీసులు..

జడ్చర్లలో శిథిలావస్థకు చేరిన ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నారు. 3వ వార్డులో సూపర్వైజర్లు శివకుమార్, కె.కృష్ణయ్య, ఆర్‌పీలు సరిత, స్వామి, డి.కృష్ణయ్య ఇల్లిళ్లూ తిరిగి అవగాహన కల్పించారు.

జాతీయస్థాయి కరాటేపోటీల్లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మక్తల్, జూలై 22: జాతీయస్థాయి కరాటే పోటీల్లో మక్తల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని డ్రాగన్ కరాటే క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శాలంబిన్‌కుమార్ అన్నారు. సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ 21 నకర్నూలు జిల్లాలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మక్తల్ నుంచి ఏడుగురు విద్యార్థులు పాల్గొని బంగారు పతకం సాధించారని పేర్కొన్నారు.

ప్రాంగణ ఎంపికలకు 102 హాజరు

పాలమూరు,జూలై22: పాలమూరు విశ్వవిద్యాలయంలో సోమవారం హైదరాబాద్ లీ ఫార్మా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ హాజరై మాట్లాడారు. ఎంపికలకు 102మంది హాజరైనట్లు పీయూ ప్లేస్మెంట్ అధికారి డా.అర్జున్‌కుమార్ తెలిపారు.

స్టాఫ్ నర్సులను విధుల్లోకి తీసుకోవాలి

నారాయణపేట టౌన్, జూలై 22: వివిధ ఆస్పత్రులలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో సేవలందించిన స్టాఫ్ నర్సులకు ఎన్‌హెచ్ఎం నోటిఫికేషన్‌లో ప్రాధాన్యత కల్పించి మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

సివిల్ ఫిర్యాదులు కోర్టులో పరిష్కరించుకోవాలి

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జూలై 22: సివిల్ ఫిర్యాదులను కోర్టులో పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ సూచించారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదులు అందాయి. బాధితులతో నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఆయన సంబంధిత సీఐలు, ఎస్సైలకు సిఫారసు చేశారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలియజేయాలని సూచించారు.

కనీస వేతనం అమలు చేయాలి

ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

నారాయణపేట, జూలై 22: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ కార్యకర్తలకు పారితోషికం రూ.18వేలు ఫిక్స్డ్ వేతనంగా నిర్ణయించాలని ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. డిమాండ్లు పరిష్కరించకపోతే హైదరాబాద్‌లోని కమిషనరేట్‌ను ముట్టడిస్తామన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉపతాసీల్దార్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందరాజు, జోషి, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, జిల్లాలోని వివిధ పీహెచ్‌సీల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు 15 అర్జీలు

దివ్యాంగుడి నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

- **దివ్యాంగుని వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించిన ఎస్పీ**

మహబూబ్‌నగర్, జూలై 22: సోమవారం ప్రజాఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఓ దివ్యాంగుడు ఫిర్యాదు చేయడానికి రావడంతో మెట్లు ఎక్కి పైకి రాలేకపోతున్నాడని గమనించిన ఎస్పీ డి.జానకి అతని వద్దకే వచ్చి ఫిర్యాదు స్వీకరించారు. ఎస్పీజిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 15 దరఖాస్తులు అందాయని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా 100 ద్వారా లేదా పోలీసు కంట్రోల్‌రూం నెంబర్ 87126 59 360కి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు.

'బీసీ డిక్లరేషన్ చేయకుండా సీఎం కాలయాపన'

వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

మాగనూరు, జూలై 22: బీసీ డిక్లరేషన్ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని ఓబీసీ రాష్ట్ర నాయకులు రవికుమార్ అన్నారు. సోమవారం బీజేపీ ఓబీసీ మండలశాఖ ఆధ్వర్యంలో తాసీల్దార్ సతీశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వాకార్యక్రమంలో వోబీసీ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మణ్, పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జులై 22: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఓబీసీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ సునీతకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ వోబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ పాల్గొన్నారు.

బుల్లెట్ చోరీపై కేసు నమోదు

మూసాపేట(అడ్డాకుల), జూలై 22 : బుల్లెట్ మోటర్ సైకిల్ చోరీపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకుల మండలంలోని శాఖాపూర్‌కు చెందిన ఆర్మీజవాన్ చంద్రశేఖర్ బుల్లెట్ మోటర్‌ను ఈ నెల 19న రాత్రి ఇంటి బయట ఉంచి వెళ్లారు. మధ్యరాత్రి వచ్చి చూసేసరికి బైక్ పోయినట్లు గుర్తించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఎస్టీవో అధికారి మృతి

- **విధులకు వచ్చిన కాసేపటికే గుండెపోటు**
- **మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఘటన**

మృతిచెందిన ఎస్‌టీవోటీ మోహన్‌రాజు

మహబూబ్‌నగర్, జూలై 22: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్‌ట్రెజరీ ఆఫీసర్ మోహన్‌రాజు(54) సోమవారం ఉదయం తన కార్యాలయంలో గుండెపోటుతో మృతిచెందారు. వనపర్తి జిల్లాకు చెందిన ఆయన ఉదయం 9గంటలకు కుమారుడు, కూతురుతో కలిసి కారులో కలెక్టరేట్‌కు వచ్చారు. కాసేపటికే ఆయన గుండెపోటుతో ఇబ్బందిపడుతూ ఒక్కసారిగా కిందపడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. క్షణాల్లో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కార్యాలయ సిబ్బంది వెంటనే ఆయనను ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. విషయం తెలియడంతో కలెక్టర్ వెంటనే దవాఖానకు చేరుకుని వైద్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వనపర్తికి తీసుకెళ్లారు.

భర్తకు జీవితఖైదు

బాలానగర్, జూలై 22: పెళ్లైన అనంతరం వరకట్నం కోసం భార్యను వేధించి... ఆమె మృతికి కారణమైన భర్తకు మహబూబ్‌నగర్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి సోమవారం జీవితఖైదు విధించారని రాజాపూర్ ఎస్సై కె.రవి తెలిపారు. ఆయన కథనం ప్రకారం... రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె అంజి అదనపు కట్నం కోసం తరచూ భార్యను వేధించేవాడు. అది భరించలేక అంజి భార్య 2019లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రాథమిక విచారణ చేసిన పోలీసులు అప్పట్లో భర్త అంజిపై, ఆయన తల్లిపై కేసు నమోదు చేశారు. కేసు పూర్వపరాలను విచారణ చేసిన అనంతరం సోమవారం మహబూబ్‌నగర్ ఫ్యామిలీకోర్టు న్యాయమూర్తి శ్రీదేవి, అంజికి జీవితఖైదు విధించారని ఎస్సై పేర్కొన్నారు.

ఇంటింటా మొక్కలు నాటుదాం: ఎమ్మెల్యే

మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 22: ఇంటింటా మొక్కలు నాటి ఆర్యోగ్యాన్ని కాపాడుకుందామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బీకే రెడ్డి కాలనీ 21 వార్డులో ఆయన ప్రజలకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం

మహబూబ్‌నగర్, జూలై 22: న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మహ